## మత్తుపదార్థాల క్రయ, విక్రయాలపై నిఘా



వివరాలు మెయిన్‌లో


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 02 ఏప్రిల్, 2025 | పేజీలు : 08


# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలి

త్వరలోనే గౌరవెల్లి నుంచి నీళ్లు అందిస్తాం.
ప్యాడీ కొనుగోలు కేంద్ర సమావేశంలో మంత్రి పొన్నం



**ప్రజాపక్షం/హుస్నాబాద్ :**1. ప్రతి రైతు అరగాలం కష్టపడి పండించిన వరి ధాన్యంతో పాటు మరి ఇతర పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా తమ ధాన్యంలను అమ్ముకుని దానితో పాటు సన్నరకం వడ్లకు ప్రభుత్వం బోనస్ ఇస్తుందని ఇలాంటి అవకాశాలను ప్రతీ రైతు వినియోగించుకుని లబ్ధిపొందాలని తెలంగాణ బిసి రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడు రైతులకు సూచించారు. మంగళవారం ఆయన హుస్నాబాద్ మండల పరిధిలోని పోతారం ( ఎస్ ) గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిద్ధిపేట జిల్లాలో తొలి వడ్ల కొనుగోలు కేంద్రంను ఏర్పాటు చేసుకోవడం చాల సంతోషంగా ఉందని అన్నారు. రైతు తమ ధాన్యంను నాణ్యతతోయపాటు 12శాతం తేమవచ్చు విధంగా చూసుకుని తేవాలని అన్నారు. ప్రభుత్వం మద్దతు ధరతో పాటు సన్నరకం వడ్లకు బోనస్ ప్రభుత్వం ఇస్తుందని ఇలాంటి అవకాశం రైతుల వినియోగించుకొనిలబ్ధిపొందాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా నేడు 8వేల కేంద్రాలను ప్రారంభించుకున్నాం. రైతులకు సబ్సిడీ ద్వారా పని ముట్లను ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగ ఇబ్బందుల్లో ఉన్నప్పటికినీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నామని పేర్కొన్నారు. అతి త్వరలో హుస్నాబాద్ మెట్టరైతుల చిరకాల కోరిక గౌరవెల్ల ప్రాజెక్టును పూర్తి చేసి ఉపకాల్వల ద్వారా పంటలకు నీళ్లు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ మనూచౌదరి,అర్‌డిఒ రాంమూర్తి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్‌హమీద్, మార్కెట్ కమీటి చైర్మెన్ తిరుపతిరెడ్డి, వైస్ చైర్మెన్ చంద్, సహకార సంఘం చైర్మెన్ బిశివయ్య, వ్యవసాయశాఖ అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**రేవంత్‌రెడ్డి నిర్ణయం చరిత్రలో నిలిచి పోతుంది:మంత్రి పొన్నం**

తెలంగాణా రాష్ట్రంలోప్రతీరేషన్ కార్డు లబ్ధిదారునికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం చరిత్రలో నిలిచి పోతుందని తెలంగాణ బిసి మరియు రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌అన్నారు. మంగళవారం ఆయన హుస్నాబాద్ పట్టణంలో బుడగ జంగాల కాలనీలో పేదలకు సన్నరకం బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 17263 రేషన్ షాపుల ద్వారా ప్రతీరేషన్ దారుడికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో చేపట్టిందని తెలిపారు. గతంలో పంపిణీ చేసిన దొడ్డు బియ్యంను చాల మంది అమ్ముకుని పథకాన్నినిర్వీర్యం చేశారని నేటితో ప్రతి ఒక్కరు సన్నబియ్యం తినే అవకాశం దొరికిందని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ మనుచౌదరి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ అహ్మద్, ఆర్‌డివొ రాంమూర్తి, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, కమీషనర్ మల్లికార్జున్, గ్రంథాల చైర్మెన్ కేడం లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మెన్ తిరుపతిరెడ్డి, సహకార సంఘం చైర్మెన్ శివయ్య, కాంగ్రెస్ నాయకులు చిత్తారి పద్మ, సరోజన, చిత్తారి రవీందర్ రాజు మైదం శెట్టి వీరన్న, నర్సగౌడు తదితరులు పాల్గొన్నారు.



# సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే నాయిని



**ప్రజాపక్షం/కాజీపేట:**నిరుపేద కుటుంబాలకు ఉచితంగా స న్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కాజీపేట పట్టణం 62వ డివిజన్ సోమిడిలో స్థానిక కార్పొరేటర్ జక్కుల రవిందర్ యాదవ్, విజయశ్రీ రజాలీతో కలిసి తెల్ల రేషన్ కార్డుగల లబ్దిదారులకు సన్న బియ్యం పం పిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రా ష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దారిద్ర్యరేఖకు దిగువనున్న తెల్లరేషన్ కార్డు కలిగిన నిరుపేద కుటుంబాలు సన్నబియ్యం తినేవిధంగాఉచితంగాఅందిస్తున్నామన్నా రు. పశ్చిమ నియెజకవర్గంలోని 97 షాపుల్లో 66335 మంది లబ్ధిదారులకు 127994 క్వింటాల ఉచిత సన్నబియ్యం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కా జీపేట తహసీల్దారు బావుసింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ అంకూస్,మాజీ కార్పొరేటర్‌లు సుం చు అశోక్, రేషన్ డీలర్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్, 62వ డివిజన్ అధ్యక్షుడు పాలడుగులఅంజనేయులు,తదితరులు పాల్గొన్నా రు.

# రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యంగా పనిచేయాలి

భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్
ఎ రాజేశ్వర్ రెడ్డి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** రక్షణ విషయంలో రాజీ పడేది లేదని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా కార్మికులు పనిచేయాలని భూపాలపల్లి ఏరియా సింగరేణి జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిఎ కార్యాలయంలో మార్చి నెలలో జరిగిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు, ఉత్పత్తి, రవాణా వివరాలను మీడియా సమావేశంలో భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ గనులు ఉపరితల గనులు కలిపి బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 6.39 లక్షల టన్నులు కు గాను, సాధించిన ఉత్పత్తి 5.14 లక్షల టన్నులు చేయడం జరిగిందని, (సాధించిన ఉత్పత్తి శాతం 80). అదేవిధంగా బొగ్గు రవాణా లక్ష్యం 6.39 లక్షల టన్నులు కు గాను బొగ్గు రవాణా 3.89 లక్షల టన్నులు చేయడం జరిగింది. (బొగ్గు రవాణా శాతం 61). ఓపెన్ కాస్ట్ కేటీకే ఓసీ 2, 3 ఓబీ రిమూవల్ 36.41 క్యూ మీ సాధించారన్నారు.ఉత్పత్తి పెంచడానికి ఉద్యోగులందరు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. గైర్ గైర్ హాజరు శాతాన్ని తగ్గించడానికి గనుల వారిగా ఆబ్సెంట్ అయిన ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. గైర్ హాజర్ శాతాన్ని తగ్గించి ఉత్పత్తిని పెంచే విధంగా అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. భారీ యంత్రాలు ఎస్‌డిఎల్‌సి పని గంటలను పెంచడానికి కృషి చేయాలని కోరడం జరిగింది. ఉద్యోగులు అందరూ రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని రక్షణ విషయంలో రాజీ పడేదే లేదు అన్నారు. భూపాలపల్లి ఏరియా ప్రారంభం నుండి ఇప్పటివరకు ఈ ఆర్థిక సంవత్సరంలోనే అత్యధికంగా 37,02,292 లక్షల టన్ను లు ఉత్పత్తి సాధించినట్లు ప్రకటించారు. ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 3.85 లక్షల టన్నులు గా నిర్దేశించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు వెంకట రామారెడ్డి, వెంకట రమణ, జ్యోతి, బిక్షమయ్య, రవికుమార్, సురేఖ, అరుణ్ ప్రసాద్, కావూరు మారుతి తదితరులు పాల్గొన్నారు.

# దొంతికి మంత్రి పదవి ఇవ్వాలి

**ప్రజాపక్షం / నర్సంపేట:** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని ఎన్ ఎస్‌యుఐ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ చిలు పూరి భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నర్సంపేట నియో జకవర్గ పరిధిలో బలోపేతం చేసి మొదటి నుండి ఎన్ని అవకాశాలు వచ్చినా వదులుకొని కాంగ్రెస్ పార్టీ వీడకుండా కార్యకర్తలని కంటికి రెప్పలా కాపాడుకుంట నర్సంపేటని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మాధవ రెడ్డికి క్యాబినెట్లో మంత్రి స్థానం కల్పించాలని అధిష్టానన్నీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.

# ఎంపిని కలిసిన ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జిల్లా ఆర్టీఏ మెంబర్‌గా నియమితులైన ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభిగౌడ్ ఎంపీని హైదరాబా ద్‌లోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞ తలు తెలిపారు. అనంతరం ఎంపీ కిరణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టి ఎల్లపుడు పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను గుర్తిస్తుందన్నారు.

# శ్రీరామనవమి కల్యాణ మహోత్సవానికి ఆహ్వానం

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలం లోని, జీడికల్ గ్రామంలోని గల, శ్రీ వీరాచల జీడికంటి శ్రీరామచంద్రస్వామి దేవాలయంలో, ఈనెల 6 తేదీన, ఆదివారం జరిగే శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవానికి, మంగళవారం, హన్మకొండ లోని స్టేషన్ ఘణపూర్ శాసనసభ్యులు, కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడి యం కావ్యకు, దేవాలయ సిబ్బంది, దేవాలయ కమిటీ, వారికి ఆహ్వాన పత్రికను మరియాపూర్వ కంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవా లయ ఈవో, వంశీ, ఆలయ చైర్మన్, మూర్తి, దేవా లయాల కమిటీ సభ్యులు, మంద శ్రీధర్ రెడ్డి, లక్ష్మి, జూనియర్ అసిస్టెంట్, భరత్, మల్లేశం, మాజీ సర్పంచ్, మార్పు శ్రీనివాస్ రెడ్డి, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# హెచ్‌సియు భూముల వేలం ఉపసంహరించండి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిథి:** హెచ్ సియు భూముల వేలం పాటను ప్రభుత్వం తక్ష ణమే ఉప సంహరించుకోవాలని సిపిఎం మాను కోట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు డిమాండ్ చేశారు. హైద్రాబాద్ సెంట్రల్ యూనివ ర్సిటీ (హెచ్‌సియు) స్థలాన్ని అక్రమంగా అమ్మ డాన్ని నిరసిస్తూ యూనిర్సిటీ గేటు ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నాకు పిలుపు ఇచ్చిన నేప ధ్యంలో మహబూబాబాద్‌లో సిపిఎం నాయకు లను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని సర్వే నెంబర్ 25లోని సుమారు 400ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయా లని నిర్ణయించడం దారుణమని దాన్నితీవ్రంగా ఖండిం చారు. ఒక వైపు వంలాది బుల్‌డోజర్లు భూమిని చదును చేస్తున్నాయని, మరోవైపు ఆ భూమి తమదేనంటూ అక్రమ కూల్చివేతకు నిరసనగా విద్యార్థులు ఆందోళన, ర్యాలీలు, ధర్నాలు నిర్వహిస్తూ విద్యార్థుల ఉద్యమంతో హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అట్టుడుకుతోం దని, బారీగా పోలీసు బలగాలను యూనిర్సిటీలోకి హోహరించగా దాన్ని విద్యార్థులు తీవ్రంగా ఖండిస్తున్నా రని, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారని,దాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేయాలని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులకు ఈ సంఘటనను ఖండించాలని ఆయన కోరారు. అరెస్ట్ అయినవారిలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్, పట్టణ కమిటి సభ్యులు, టౌన్ కార్యదర్శి రావుల రాజు, చీపిరి యాకయ్య, హేమ నాయక్ ఎస్ఎఫ్: జిల్లా నాయకులు బానోతు సింహాద్రి నాయక్‌లు టౌన్‌పోలీసులు అరెస్ట్ చేసినవారిలో ఉన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** రాష్ట్ర ప్రభు త్వం సరైన సమయంలో సాగు నీరు విడుదల చేయకపోవడంతో వేసిన పంటలు నీళ్లు లేక ఎండిపోవడంతో రైతులు తీవ్ర నష్టపోతున్నారని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ జన గామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రాంమోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కంఠాయ పాలెం గ్రామంలోని కస్నా తండాలో నీళ్లు లేక ఎండిపో యిన పంటలను బీజేపీ ప్రతినిధి బృందం పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో రైతులకు సకాలంలో సాగునీరు విడు దల చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నా రని చెప్పారు. పంటలు ఎండిపోయి తీవ్ర నష్టపోయిన రైతులకు న్యాయం చేసే వరకు బీజేపీ పోరాటం చేస్తుం దని అన్నారు. బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా, మండల నాయకులు రంగు రాములు, కొలుపుల శంకర్, పల్లె కుమార్, రచ్చ కుమార్, బి.నవీన్‌రెడ్డి, బి.సురేశ్, పైండ్ల రాజేశ్, అనిల్, సుధాకర్, నవీన్, విష్ణు, శివ, సంతోశ్, రాజు, శ్రీనాథ్, భాస్కరాచారి, సందీప్, మహేశ్, శ్రీకాంత్, నరేశ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# భూముల వేలాన్ని వెంటనే ఆపాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ భూముల వేలం పాటను వెంటనే నిలిపివేయా లని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రం లోని సీపీఎం పార్టీ నాయకులను, ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారని, ఈ అక్రమ అరెస్టులను ఖండించాలని అశోక్ అన్నారు. హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను విరమించాలని, సోమ వారం జరిగిన యూనివర్సిటీ విద్యార్థుల పోరాటంపై పోలీసుల పైశాచికత్వాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలనలో కూడా యూనివర్సిటీ భూములు అమ్ముకునే పరిస్థితి తప్పడం లేదని అన్నారు. హెచ్‌యూసీ యూని వర్సిటీ భూమిని వేలం పాట ద్వారా అమ్మకానికి పెట్టడం దురదృష్టకరమన్నారు. విద్యార్థులను, విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయడం, సీపీఎం పార్టీ నాయకులు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులను ముందస్తుగా అక్రమ అరెస్టు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ భూముల వేలం పాటను ఆపి విద్యార్థి సంఘం నాయకులపై పెట్టిన కేసు లను ఎత్తివేసి, అరెస్టు చేసిన వారిని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించడానికి కూడా వెనుకాడమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి.యాకూబ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అమీర్, ఎస్ఎఫ్ఐ తొర్రూరు మండల అధ్యక్షుడు కల్యాణి ఆకాశ్, మండల ఉపాధ్యక్షులు మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా కన్వీనర్‌గా రణధీర్‌రెడ్డి

**ప్రజాపక్షం/గూడూరు:** రెడ్డి డెవలప్మెంట్ సోషల్ మీడియా కన్వీ నర్‌గా రాగడి రణధీర్‌రెడ్డి నియమితులయ్యారు.మంగళవారం దానికి సంబంధించిన నియామక పత్రాన్ని రెడ్డి కమ్యూనిటి డెవల ప్మెంట్ సోసైటి నేషన్‌ల్ కన్వీనర్ వల్లపు వెంగల్రెడ్డి రెడ్డి కమ్యూనిటి డెవలప్మెంట్ సోసైటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రపురెడ్డి సురేందర్‌రెడ్డి చేతుల మీదుగా అదుకోవడం జరిగింది. ఈసంద ర్భంగా రెడ్డి కమ్యూనిటి డెవలప్మెంట్ సోసైటి సంస్థ విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ తో పాటు పక్క రాష్ట్రాలలో సంస్థ కార్యకలా పాలను రేసే ఆలోచనకు ఈ నియాయకం చేపట్టడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు సురేందర్ రెడ్డి తెలిపారు. నూత నంగా నియమితులైన రణధీర్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి చేసిన కృషికి గుర్తించినందుకు దేశ స్థాయిలో సంస్థ కోసం పనిచేసేలా ప్రోత్సహించిన రెడ్డి కమ్యూనిటి డెవలప్మెంట్ సోసైటి నేషనల్ కన్వీనర్ వల్లపు వెంగల్రెడ్డి రెడ్డి కమ్యూనిటి డెవలప్మెంట్ సెసైటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యోక్షుడు ఎర్రపురెడ్డి సురేందర్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పెంచిన టోల్ చార్జీలు తగ్గించండి



**ప్రజాపక్షం/గూడూరు:**రాష్ట్ర వ్యాప్తంగా టోల్ చార్జీలను సోమ వారం అర్థరాత్రి నుండి పెంచడం జరిగింది వాటీని వెంటనే ఉపసం హరించుకోవాలని సిపిఐ గూ డూరు మండల కార్యదర్శి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో ఉన్న విధంగానే టోల్ ఛార్జీలను పాత చార్జిలనే కోనసా గించాలని వారు డిమాండ్ చేశారు.ప్రయాణికుల మీద వాహనదా రుల మీద అదనపు భారం వేయొద్దని కొరడం జరిగింది.కోన్ని ప్రాంతాలలో టోల్ చార్జీలను తగ్గించి తెలంగాణలో హిస్టారీతిలో టోల్ చార్జీలను పెంచడం సబబుకాదని వెంటనే ఉపసంహరించ పోతే ఆందోళనలు చేస్తామన్నారు.జాతీయ రహదారులు ఎన్ హెచ్ (ఎవన్) మూడున్నర శాతం నుండి ఐదు శాతం వరకు పెంచడం అదేవిధంగా ఔటర్ రింగ్ రోడ్ టోల్ చార్జీలు కూడా పెంచడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.తక్షణమే కేంద్ర ప్రభుత్వం పాత పద్ధతిలోనే టోల్ చార్జీలను యధావిదంగా కోనసాగించాలని డిమాండ్ చేశారు.

# ఉస్మానియా యూనివర్సిటీలో ఆంక్షలు ఎత్తివేయాలి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః** కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 13వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్టర్ ద్వారా సిటీలో ఎలాంటి ఆందోళనలు ధర్నాలు, నిరసనలు చేయకూడదని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులకు విరుద్ధంగా విహరించిన వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీ చేశారని అధికార ప్రతినిధి జగన్ అన్నారు. యూనివర్సిటీలో అభ్యుదయ విప్లవ చైతన్యం కలిగి ఉన్న విద్యార్థుల పోరాటాలను అణిచివేయడానికి విద్యార్థుల ఆందోళన ధర్నాలను నిషేధించిన ప్రభుత్వం చేపట్టిన ఈ చర్య రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రభుత్వం కేవలం కార్పొరేట్ దళారీల నిరంకుశ బూర్జవ వర్గంకు విద్యను ప్రయివేట్‌పరం చేయడం యూనివర్సిటీ భూములకు కార్పొరేట్లకు అప్పజెప్పడానికి అమ్మడానికి పథకాన్ని రూపొందించారు. అందులో భాగంగానే యూనివర్సిటీలో ఘోర మైన నిరంకుశ పాలన కొనసాగుతుంది. 32వ రాజ్యాంగ చట్ట సవ రణ ద్వారా చట్టబద్ధత కల్పించిన సెంట్రల్ యూనివర్సిటీకి సంబం ధించిన భూములను రాజ్యాంగం కల్పించిన చట్టబద్ధతను పట్టించు కోకుండా 400 ఎకరాలను అమ్మకానికి పెడుతున్నారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాన్ని ప్రవేశించే వారి గొంతులు మొక్కేస్తున్నార న్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వరకు వ్యతిరేకిస్తూ ఇప్పటికి పోరాడుతూనే ఉన్నారు. దేశ రాజకీయాల్లో ముఖ్యంగా తెలంగాణ సామాజిక రాజకీయ, ఆర్థిక పోరాటాలలో క్రియాశీల కంగా పాల్గొన్నారు. ప్రజా మౌళి సమస్యల పరిష్కారాన్ని అనేక త్యాగాలు చేశారు. నేడు చాలా మంది అనుభవిస్తున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక ఫలితాలను విద్యార్థులు వీరోచిత పోరాటాల ఫలి తమే కానీ నేడు దోపిడి పాలన వర్గాలు మాత్రం దళారిఇ నిరంకుశ ప్రయోజనాలను పరిరక్షించడం తమ ప్రధాన లక్ష్యంగా పెట్టుకు న్నారు. యూనివర్సిటీలో ప్రభుత్వం విధించిన నిర్బంద ఆంక్షలను వెంటనే ఇప్పియాలని ప్రజా వ్యతిరేక దళారి బూర్జువా కార్పొరేట్ అనుకూల నిషేధపు ఆంక్షలు ఎత్తివేసే వరకు విద్యార్థులంతా ఐక్యమై ఉద్యమించండని పిలుపునిచ్చారు.

# హైదరాబాదులో 8న ధర్నా

**ప్రజాపక్షం/నర్సంపేట:** ఆదివాసీలను హత్యలు చేస్తూ న్న కేంద్ర ప్రభుత్వ ఆపరేషన్ కగార్ ను నిలిపివేయా లని, హైదరాబాదులో ఏప్రిల్ 8న ధర్నాను జయప్రదం చేయాలనిసిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయ కులు దయాకర్, ఎలకంటి రాజేందర్ అన్నారు.సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ కి వ్యతిరేకంగా ఏప్రిల్ 8వ తారీఖున హైదరాబాదు ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నా కార్య క్రమాన్ని విజయవంతంచేయాలనిమంగళవారం వరంగల్ రోడ్డు అమర వీరుల స్థూపం వద్ద గోడ పత్రికలు ఆవిష్కరణచేశారు.వారు మాట్లాడుతూ చతిస్గడ్ రాష్ట్రం లో ఆదివాసులు పై జరుగుతున్న హింస, దౌర్జన్యాలు, ఎన్‌కౌంటర్ పేరుతో జరుగుతున్న హత్యలను అన్ని వర్గాల ప్రజలు ఖండించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో సహజ సిద్ధంగా ఏర్పడ్డ ప్రకృ తి సంపదను కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా కట్ట బెట్టేందుకే ఆదివాసులను అవసరమైతే బలవంతంగా ఖాళీ చేయించి ఆ వనరులన్నీ బిజెపి అనుకూల కార్పొ రేట్ శక్తులకు ఇవ్వడం కోసం కుట్రలు చేస్తుందని బిజెపి పాలనలో అత్యాకాండ, క్రూరత్వానికి పరాకాష్ట గత మూడు సంవత్సరాల నుండి హిందుత్వ శక్తులు మరింత దూకుడుగా వ్యవహరిస్తూ పనిచేస్తున్నాయని, ప్రశ్నించే శక్తులను వ్యక్తులను భయభ్రాంతులకు గురి చేస్తూ వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ వివిధ రకాల తప్పుడు కేసులు ఇరికించి జైలల్లో పెడుతున్న పరిస్థితి నేడు ఉందన్నారు. ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు గట్టి కృష్ణ, బోగి సారంగపాణి, నాయకులు సాంబయ్య, విరస్వామి,కొమురయ్య,ఆకులవెంకటస్వామి, రం జిత్, అశోక్, క్రాంతి కుమార్, పులక్క ,బొంక్యూరి సౌందర్య, గుర్రం అజయ్ , చందు, మదనన్న, రాజే శ్వరి, లింగయ్య, నాగరాజు, కొమరమ్మ ఉన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవానికీ సన్నబియ్యం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సన్న బియ్యంతో పేదల కడుపు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామం లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమం పంపిణీలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలోనే పేదల కడుపు నింపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుని సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ శ్రీనాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



**ఎల్కతుర్తి :** ఎల్కతుర్తి మండలకేంద్రం లోని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో చౌకధరల దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందన్నారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ బక్కి, ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు సుఖినే సంతాజీ, మాజీ సింగల్ విండో చెర్మన్ గోలి రాజేశ్వరరావు, పొన్నం యువసేన అధ్యక్షులు, తంగేపల్లపల్లి రమేష్, హింగే శ్రీకాంత్, పాక రమేష్,అంబాల స్వామి, అంబాల జగన్, మాటూరి సారయ్య, గోడిశాల రాజయ్య కడారి సురేందర్, అంబాల యువరాజు, ప్రదీప్, బొంకురి ఐలయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపూర్:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సన్నబియ్యం అందిస్తున్నారని మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు అన్నారు. నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం



మండలంలోని డీలర్ షాప్ నెంబర్ 2 నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వమని పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి సన్నబియ్యం పంపిణీ చేస్తామని మాటచ్చారు.డిప్యూటీ తహసీల్దారు రాజ రేణుక, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలగందుల రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల ప్రసాదరావు, మాజీ ఎంపిటిసి దేవినేని జ్యోతి,వేణుగోపాలరావు,మండలఆర్ఐ చిన్నమొని స్వామి, రేషన్‌షాప్ డీలర్ ఎడ్ల సునీత మోహన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి మూడుపుల్ సింగ్, గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మగాని నవీన్, నాగరాజు, వేపచెట్టు తండా గ్రామ పార్టీ నాయకులు గుగులోతు రాజు, నాజీ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు మోహన్, మత్స్య వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ మూడు దేవేందర్, రేషన్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.



**నర్సంపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా నర్సంపేట పట్టణానికి చెందిన 23వ వార్డులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ప్రారంభించారు. పెండెం రామానంద్ మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఓబీసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, వార్డు ఇంచార్జ్ మాదాసి రవి కుమార్, వార్డు అధ్యక్షులు పెద్దపెల్లి శ్రీనివాస్, 16వ వార్డ్ ఇంచార్జ్ భాణాల శ్రీనివాస్, బైరగొని రవి, మాజీ వార్డు సభ్యులు గండి గిరి, కోమటి సరోజన, సంగెపు తేజ, పెద్దపెల్లి కేదారి, వేముల జంపయ్య, సృజన, ప్రభుదాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు..

**నర్సంపేట :** ఆరు గ్యారంటీల్లో నాలుగు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిందని మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు. నర్సంపేట పట్ట



ణంలోని 21, 22,వ డివిజన్లో 8 నెంబర్ రేషన్ షాప్ వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం సాంబయ్య ప్రారంభించారు. వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీల్లో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ , ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గతంలో 500 కే గ్యాస్, ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తో పాటు నేడు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలను కూడా విజయవంతంగా అమలు చేస్తుందని నర్సంపేట నియోజకవర్గం లో శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో ప్రజలకు రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పథకాలు దుర్వినియోగం కాకుండా భాగస్వాములై చూడాలన్నారు.పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగంగౌడ్, బాణాల శ్రీనివాసు, దండెం రతన్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్, పట్టా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాయి పటేల్, 22వ డివిజన్ మైనార్టీ నాయకులు ఎండి వాజిద్, స్వచ్ఛంద సంస్థల నాయకులు బెజ్జంకి ప్రభాకర్, డీలర్ శశిరేఖ, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

**హసన్ పర్తి :** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే



కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ లో మంగళవారం హసన్ పర్తి మండల ఎమ్మార్వో చల్ల ప్రసాద్ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని గ్రామంలోనీ రేషన్ షాప్ లోసన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లోకార్పొరేటర్ గురుమూర్తి. శివకుమార్,66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాన్పర్తి. కిరణ్ మాజీ జెడ్పిటి సి వింజమూరు .వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి , మాజీ ఎర్రగట్టు గుట్ట చైర్మన్ జన్ను రవీందర్ ,మాజీ ఉపసర్పంచ్ దేవస్థానం చైర్మన్ బల్సుకురి.శ్రీనివాస్ ,మాజీ ఉపసర్పంచ్ గొర్రె రమేష్, మాజీ జెడ్పిటి సి పోతురాజు ప్రభాకర్ , సీనియర్ నాయకులు బాక్సింగ్ నరసింహారావు, మాజీ దేవస్థానం డైరెక్టర్ పెద్దమ్మ సురేష్, దారి మధు, కోడలి .మురళి ,జన్ను రమేష్ సీనియర్ నాయకులు బోడ కిషోర్ ,మేకల ఆనంద్ ,గరిగ రాజు, 66వ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల మధు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే ఎల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నేదునూరి. సునీల్ ఆధ్వర్యంలో రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ చేశారు. బైరాన్ పల్లి, సూద న్ పల్లి, నాగారం, పెంబర్తి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ చేశారు.



**చిట్యాల:** తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వం ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గ్రామాలలో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలోని వెంకట్రావు పల్లి సి లో మంగళవారం రేషన్ షాపుల వద్ద ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై రేషన్ లబ్ధిదారులకు స్థానిక తహశీల్దార్ నల్లబెల్లి హేమ, సంబంధిత శాఖ అధికారులతో, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్న బియ్యం రేషన్ దారులకు పంపిణీ చేశారు.మండలంలోని గ్రామాలలో కాంగ్రెస్ మండల నా యకులు, జిల్లా నాయకులు, గ్రామస్థాయి నాయకులతో కలిసి రేషన్ షాప్ ల వద్ద బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, టౌన్ అధ్యక్షుడు బుర లక్ష్మణ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, నాయకులు చిలుకల రాయకోమురు, ఏఎంసి డైరెక్టర్ మెరుగు లక్ష్మి, నాయకులు కామీడీ రత్నాకర్ రెడ్డి, బుర్ర శ్రీనివాసు, కాంగ్రెస్ పార్టీ మండల, జిల్లా, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నెక్కొండ:** పేదవాళ్ల ఇండ్లలో నిజమైన ఉగాది నేడే అని టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో పలు రేషన్ షాపులలో ప్రభుత్వం ఉగాది నుండి పేద ప్రజలకు సరఫరా చేస్తున్న రేషన్ బియ్యం సన్న బియ్యం పంపిణీ చేస్తున్నందున వాటిని ఆయన నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, తహాసిల్దార్ వేముల రాజకుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్, లతో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మెజార్టీ ప్రజలు సన్న బియ్యం లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, దీన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చైనా భరించి పేద ప్రజలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నదన్నారు. డిప్యూటీ తాసిల్దార్ పలకొండ రవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కీ అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజిపి బండి శివకుమార్, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు కృష్ణ కొల్లి వెంకటసుబ్బారెడ్డి, ఈదునూరి సాయి కృష్ణ, మైనారిటీ నేతలు షబ్బీర్, అన్వర్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



**కమలాపూర్:** తెలంగాణ రాష్ట్రంలో పండిన సన్న బియ్యం ఇతర దేశాలకు ఎగుమతి చేసే విధంగా వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందామని, పేదవాడి కడుపు నింపడానికే సన్న బియ్యం పథకం ప్రారంభించామని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ అన్నారు. మంగళవారం కమలాపూర్ మండల కేంద్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఏర్పాటు చేసిన నిరుపేదలకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని అందజేశారు. కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చరణ్ పటేల్, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్లు జనగాని శివకృష్ణగౌడ్, బిక్షపతి, శ్రీధర్, కిన్నెర కృష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోడేటి బిక్షపతి, మనీష్, విష్ణుదాస్ వంశీధర్ రావు, బొల్లం రాజిరెడ్డి, మౌటం కుమారస్వామి, మాట్ల రవీందర్, మాట్ల రమేష్, కెత్తె రవి, బాలపూరి కనకరత్నం, కంభంపాటి ప్రసాద్, కొత్తపల్లి రాజు, యుగేందర్, నారాయణ రెడ్డి, తిరుపతి రెడ్డి, నాంపల్లి ప్రభాకర్, కొండం రమేష్, పుల్లూరి శ్రీనివాస్ రావు, కృష్ణ, రమేష్, విజేందర్, సుభాష్, ధర్మల శ్రీకాంత్, రోహిత్, వాటి శ్రీకాంత్, శ్రీనివాస్, రాజేష్, దినేష్, అశోక్, అనిల్, సమ్మయ్య, ఐలయ్య, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**గణపురం:** ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలందరికీ సన్నబియ్యం అందిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై, ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ దేవేందర్, పి ఎస్ సి ఎస్ చైర్మన్ కనబోయిన కుమార్ యాదవ్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, గణపురం మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, దూడపాక శంకర్, కో ఆప్షన్ నెంబర్ చోటే మియా,గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో చైతన్య గ్రంథాలయం

**ప్రజాపక్షం/కమలాపూర్:** స్నేహ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కీ.శే. తొగరి కనుకమ్మ, ఐలయ్యల నివాసంలో చైతన్య గ్రంథాలయం ను రిటైర్డ్ ఎంపిడివో తొగరి హనుమయ్య, మండ రాజ్ కుమార్, మాటూరి వెంకట రమణ చారి, కాంగ్రెస్ గుల ప్రసాద్, మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జనగాని సుమన్ గౌడ్, పొగాల నరేందర్ రెడ్డి, గోపగాని కృష్ణకాంత్ ల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ అధ్యక్షులు జనగాని సుమన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నరెడ్ల సీతారాంరెడ్డి, ఉపాధ్యక్షురాలు మాదిరెడ్డి సంధ్యా రాణి, సహాయ కార్యదర్శి కన్నెబోయిన అశోక్, కోశాధికారి జనగాని రామ్ మోహన్, గౌరవ అధ్య క్షులు కోడిగూటి బాలరాజు, సంయుక్త కార్యద ర్శులు సన్నపు పద్మ, బాడీ ఫ్రీజర్ కో ఆర్డినేటర్ యాటాల ఎల్లస్వామి, ప్రచార కార్యదర్శులు దబ్బెట శ్రీకాంత్, దబ్బెట పండు, జనగాని అఖిలేష్, జనగాని కుమారస్వామి, చింతల మహేందర్, చింతల సదానందం, కోడిగూటి రవి వర్మ, మహిళలు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో మంగళవారం చలివేంద్రాన్ని ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో సుమన్ మాట్లాడుతూ గ్రామ పంచాయితి ఆధ్వర్యంలో వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి రాజేశ్వర్, కారోబార్ వివేకసింగ్ పాల్గొన్నారు.

## మూగజీవాలకు సోలార్ పంప్

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** మహాదేవపూర్ రేంజ్ పరిధి అటవీ ప్రాంతాల్లో మండుటెండలకు అల్లాడిపోతున్న మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు అటవీ అధికారులు వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం అటవీ ప్రాంతంలో సోలార్ పంప్ ఏర్పాటు చేసి నీటి పంపింగ్ ద్వారా మూగజీవాల దాహార్తిని తీర్చుకున్నారు.

## భద్రకాళి అమ్మవారికి జపహోమార్చనాభిషేకాలు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ మహా నగరంలోని చరిత్ర ప్రసిద్ధి గాంచిన భద్రకాళి దేవస్థానంలో వసంత నవరాత్ర మహోత్సవాలు మంగళవారం మూడో రోజుకు చేరుకున్నాయి. మంగళవారం ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరిపిన అనంతరం కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపాల్సిన విశేష జపహోమార్చనాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష కరవీర(గులాబి రంగు గన్నేరు) పూలతో అర్చన జరిపి అమ్మవారికి నివేదికలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ చేసినట్లు భద్రకాళి దేవస్థానం కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ శేషు భారతి తెలిపారు.

# విద్యార్థి నేతలపై కేసులు ఎత్తివేయాలి




**ప్రజాపక్షం/జనగామప్రతినిధి:** సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మకాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆపాలని సెంట్రల్ యూనివర్సిటీలో పోలీస్ నిర్బంధాన్ని నిలిపివేయాలని, అక్రమంగా విద్యార్థి నేతలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్లేకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ అధ్యక్షత వహించగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని ప్రజాస్వామికంగా రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం సమంజసం కాదన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల పట్ల రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేస్తూ ప్రకటన చేయకుంటే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, సింగారపు రమేష్, బొట్ల శేఖర్, జిల్లా కమిటి సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, చందు, రమేష్, సోమన్న, గణేష్, మహేందర్, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ కమలాపూర్:** ఈ నెల 2 నుండి 15వ తేది వరకు నిర్వహించే శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహోత్సవాల వాల్ పోస్టర్ ను హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ఆవిష్కరించారు. కమలాపూర్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలోని సీతారాములను దర్శించుకున్న తను ఆలయ ప్రాంగణంలో ఆలయ అర్చకులు సత్యనారాయణ చార్యులు, సీతారామచార్యులు, వెంకటచార్యులు, రాఘవాచార్యుల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నట్లు ఆలయ పూజారి ప్రధమ కు విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ.... బ్రహోత్సవాలను కన్నుల పండుగలా ప్రజలు జరుపుకోవాలని అన్నారు. దేవుడి ఆశీస్సులతో పాడి పంటలతో సుఖ సంతోషంగా ప్రజలు జీవించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. నాయకులు పాల్గొన్నారు.

## శ్రీసీతారామంజనేయ శివాలయ కమిటీ అధ్యక్షునిగా మహేందర్

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలోని శ్రీసీతారాంజనేయస్వామి ఆలయ కమిటిని మంగళవారం ఆలయ వ్యవస్థాపకుడు రమేష్ గురుజీ ఆధ్వర్యంలో ఎన్నిక చేయడం జరిగింది.అధ్యక్షుడిగా రంగు మహేందర్,ఉపాధ్యక్షులుగా సారంపల్లి మల్లారెడ్డి, పూజారి వెంకటస్వామి, జనరల్ సెక్రెటరిగా పన్నీరు రాజశేఖర్, కోశాధికారి బాల్లె రామస్వామి, జాయింట్ సెక్రెటరి మండల రాజు,ఇసి మెంబర్సుగా కుంట రాజయ్య,కమిటీ సభ్యులు సిహెచ్ కుమార స్వామి,గోదల మధుసూదన్‌రెడ్డి,జక్కుల సంపత్,బిచ్చు చంద్రయ్య,మేర్గు రంజిత్,రంజిత్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది ఈ సంధర్భంగా అధ్యక్షుడు మహేందర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి అహర్నిశలు కృషిచేస్తానని తెలిపారు.

## వినియోగదారుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శ్రవణ్



**ప్రజాపక్షం/నెక్కొండ :** భారత వినియోగదారుల సమాఖ్య కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వరంగల్ జిల్లా నెక్కొండలనికి చెందిన బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ ఎంపికయ్యారు. మూడు దశాబ్దాలుగా వినియోగదారుల ఉద్యమంతో మమేకమై వినియోగదారుల మండలిలో, పౌర సరఫరాల విభాగానికి సంబంధించిన ప్రభుత్వ కమిటీల్లో శ్రవణ్ కుమార్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 1994లో వినియోగదారుల సాధారణ కార్యకర్తగా మొదలైన శ్రవణ్ ప్రస్థానంలో నెక్కొండ వినియోగదారుల మండలిని ఏర్పాటు చేసి మండల, వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా పదేళ్లకు పైగా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతీయ కార్యదర్శిగా రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగారు. ప్రస్తుతం వినియోగదారుల మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న శ్రవణ్ కుమార్ కు జాతీయ నాయకత్వం సీసీఐలో చోటు కల్పించి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించింది. ఫుడ్ అడ్వైజరి కమిటీ, ప్రైస్ మానిటరింగ్ కమిటీలలో పనిచేసిన శ్రవణ్ కుమార్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలో ప్రస్తుతం బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. నూతనంగా తనకు అప్పగించిన ఈ బాధ్యతను అంకితభావంతో నిర్వర్తిస్తానని, తన నియామకానికి సహకరించిన సిసిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, సీసీఐ పూర్వ అధ్యక్షులు మొగిలిచర్ల సుదర్శన్ లకు, తనను ఎంపిక చేసిన సీసీఐ చీఫ్ పాట్రన్ డాక్టర్ అనంత శర్మ, జాతీయ అధ్యక్షులు ప్రీతి పాండే, డైరెక్టర్ కైలాష్ లకు పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అపూర్వ విద్యార్థుల ఆత్మీయత... ఆదర్శం



**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలోని హైస్కూల్ 1990–1991 వ సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు 35 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గూడూరు గ్రామంలోని సాధన రిసార్ట్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని అపూర్వకంగా అట్టహాసంగా ఘనంగా జరుపుకోవడంతో ఆదర్శంగా నిలుస్తున్నారు. వారు చదువుకున్న సమయంలో పాత జ్ఞాపకాల్ని నెమరు వేసుకున్నారు. వారి కుటుంబ సభ్యుల వివరాలు ఒకరికొకరు వివరించుకుంటూ ఆనందంగా గడిపారు. ఆట, పాటలతో అట్టహాసంగా ఆలరించారు. 35 సంవత్సరాల తర్వాత ఇంత మంది ఒకే వేదిక పైకి చేరడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా ఉత్సాహంగా గడిపారు. వారి వయసును మరిచి మరోకసారి బాల్యంలోకి వెళ్ళి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బాలసాని దేవేందర్, నద్దునూరి భద్రయ్య, మార్క వెంకటేశ్వర్లు, చేరాల రమేష్, తౌటం శ్రీనివాస్, పిల్లల విద్యాసాగర్, సాంబయ్య, పుల్ల సమ్మయ్య, పుల్ల ఏలియా, మాట్ల పున్నం, మార్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి ప్రధాన అర్చకులు శేషయ్యకు సత్కారం



**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్ :** భద్రకాళి ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ శేషయ్యను వరంగల్ ఉమ్మడి జిల్లా మున్నూరు కాపు సంఘం పక్షాన సన్మానించారు.నేషనల్ సంస్కృతి విశ్వవిద్యాలయం వార్షికోత్సవ సందర్భంగా వరంగల్ నుండి భద్రకాళి అమ్మవారి ఉపాసకులు బ్రహ్మశ్రీ శేషయ్యను ఆగమ ధ్యుమణి జాతీయ పురస్కారాన్ని తిరుపతిలో అందజేయడం జరిగింది. దానికి గాను మంగళవారం అయ్యగారిని బొకే, శాలువలతో ఘనంగా సత్కరించడమైనది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కటకం పెంటయ్య , హనుమకొండ జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రవికుమార్, ప్రధాన కార్యదర్శి పెరుకారి శ్రీధర్, కోశా కోశాధి కారి పూజారి సత్యనారాయణ, సుంకరి పరమేశ్వర్, ములుగు జిల్లా అధ్యక్షులు పిట్టల మధుసూదన్, సుంకరి రవీందర్, చింతల బిక్షపతి తదితరులు పాల్గొని భద్రకాళి ఆలయంలో సత్కరించారు.

## దివ్యాంగ బాలుడికి వీల్‌చైర్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** విద్యఫౌండేషన్ వ్యవస్థాపకులు, కవి, ఉపాధ్యాయుడు బిల్ల మహేందర్, సరిత వివాహదినోత్సవం సందర్భంగా కరీమాబాదుకు చెందిన ఆరవ తరగతి చదువుతున్న దివ్యాంగ బాలుడు రామగిరి అభినవ్ కు రూ. 6000 విలువైన ఉచితంగా వీయిల్ చైర్ తో పాటుగా ఫౌండేషన్ నుండి రూ. 2000ల నగదు అందజేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లిలోని ఫౌండేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారులు గురిజాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మహేందర్ వివిధ సామాజిక, మానవీయ అంశాలపై రచనలు చేస్తూనే దివ్యాంగ, అనాథలు మరియు నిరుపేదలకోసం ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి గత దశాబ్దకాల నుండి పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పేర్కొంటూ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అంజనీదేవి, చంద్రశేఖర్.. తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్వాయి పాపన్న వర్ధంతి

**ప్రజాపక్షం/టేకుమట్ల:**బహుజన విముక్తి వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని నేడు టేకు మండలంలోని గౌడ, బీసీ కులాల సంఘాలందరునిర్వహించాలని మండలం గౌడ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, బహుజన విముక్తి బిద్ద సర్వాయి సర్దార్ పాపన్న వర్ధంతిని జరుపుకోని పాపన్న ఆశయాలను కొనసాగించాలన్నారు.

## రజనీకుమార్‌కు పరామర్శ

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** మండలంలోని బైరాన్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బండి రజనీకుమార్ తల్లి బండి సారమ్మ ఇటీవల మృతిచెందారు. మంగళవారం రజనీకుమార్‌ను ఎల్లాపూర్ గ్రామ మాజీ సర్పంచులు పాడి రామకృష్ణారెడ్డి, దేవనబోయిన కుమారస్వామి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపి సారమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు ఎర్ర ప్రేమానందం, దేవనబోయిన శంకర్, చిట్యాల కమలాకర్ పాల్గొన్నారు. అంతకుముందు 66వ డివిజన్ మాజీ సర్పంచ్ పుల్ల రవీందర్, దుర్గారాం తల్లి పుల్ల లక్ష్మి మృతిచెందగా ఎల్లాపూర్ గ్రామ మాజీ సర్పంచులు పాడి రామకృష్ణారెడ్డి, దేవనబోయిన కుమారస్వామిలు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# రేషన్‌షాపుల్లో మోదీ ఫోటో ఉంచాలి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** గత ఐదు సంవత్సరాలుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ పేదలకు ఉచిత బియ్యం అందిస్తుంటే తామే మొత్తం ఇస్తున్నట్లుగా రాష్ట్ర సర్కారు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని బిజెపి నాయకులు విమర్శించారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంమైంది. కాగా రేషన్ షాపుల ఎదుట స్థానిక నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసారు. వాటిపై బిజెపి మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ అధ్వర్యంలో రేషన్ షాపుల వద్దకు చేరుకుని అభ్యంతరం వ్యక్తంచేసారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కిలోకు రూ.40తో పేదలకు ఉచిత బియ్యం అందిస్తుంటే ప్రధాని మోడీ ఫోటో ప్రదర్శించకపోవడం బాధకరమన్నారు. తహసీల్దార్ ప్రవీణ్ కుమార్‌ను వివరణ కోరితే ఫ్లెక్సీల ఏర్పాటుపై తమకు ఏలాంటి ఆదేశాలు లేవని చెప్పారని తెలిపారు. పలు రేషన్ షాపుల ముందు స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగించి, మోడీ ఫోటోతో కూడిన ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసారు. సిద్ధిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృధ్వీరాజ్, సీనియర్ నాయకుల దొంగల కొంరయ్య, నాయకులు సదానందం, వేణు, రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి.. పేదలకు సంజీవని

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** అనారోగ్యంతో ప్రైవేట్ దావఖానలో వైద్యం చేయించుకున్న రోగులకు సిఎంఆర్ ఎఫ్ చెక్కుల ద్వారా ఆర్థికంగా కొంత రిలీఫ్ నిచ్చే విధంగా ప్రభుత్వ సహాయం అందజేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీలో రాని రోగుల కోసం ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థికంగా వైద్యం చేయించుకొని నష్టపోయిన వారిని ఆదుకునేందుకు సహాయపడుతుందన్నారు.
పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఓ సంజీవినిగా ఉపయోగపడుతుందని వివరించారు.టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, అప్పం కిషన్, ముంజల రవీందర్, దాట్ల శ్రీనివాస్, తోట రంజిత్, మహేందర్ స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ పట్ల సర్వత్రా హర్షం



**ప్రజాపక్షం/టేకుమట్ల:** ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందనీ, తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెదలందరూ తినే విధంగా సన్న బియ్యం కార్యక్రమం అందుబాటులోకి తెచ్చారని ఉచిత సన్న బియ్యం పంపిణి కోసం ప్రభుత్వం కిలోకు రూ.50 వరకు ఖర్చు చేసిందని. ధనవంతులు తినే సన్న బియ్యం ఇక పై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణిని లాంచనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. దేశంలోనే తొలిసారిగా రేషన్ కార్డ్ దారులకు ఉచితంగా సన్న బియ్యం కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందిని తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని, సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల కోసమే ఆలోచిస్తుందని అన్నారు. అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకం కాంగ్రెస్ పరభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. అనంతరం మండలంలోని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ విజయ లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, వైనాల రవీందర్, కత్తి సంపత్ ,బండ శ్రీకాంత్, పెరుమాండ్ల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

**రఘునాథపల్లి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు దారులకు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకం మంగళవారం మండలంలోని కన్నయపల్లి, ఇబ్రహీంపురం, కంచనపల్లి, ఖిలాషాపురం గ్రామాలలో గల రేషన్ దుకాణాలలో కాంగ్రెస్ పార్టి నాయకులంతా కలిసి రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం అందించి పథకాన్ని ప్రారంభించడం జరిగింది. కాంగ్రెస్ పార్టి జిల్లా యువజన నాయకుడు లోనె శ్రవణ్‌కుమార్, గ్రామ పార్టి అధ్యక్షుడు పగిడిపాల అశోక్, మాజీ సర్పంచ్ నలుగురి ఉపేందర్, మాజీ వార్డు మెంబర్ పొన్నం కుమార్, సేరి సోమిరెడ్డి, బాషపాక కుమార్, మంతపురి అనిల్, కన్న సోమయ్య, మల్కాపురం అశోక్, సతీష్, భాస్కర్ పాల్గొన్నారు.



## శివాలయం నిర్మాణం కోసం ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని టీబీ తండా గ్రామానికి చెందిన గ్రామ ప్రజల కోరిక మేరకు నూతన శివాలయానికి రూ.40వేల విలువచేసే గ్రానైట్‌ను స్టేషన్‌ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఆర్థిక సహాయం చేసిన ఎల్లయ్యకు టీబీ తండా గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీ తండా గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి తొట్టిపై పడి ఒకరు మృతి

**ప్రజాపక్షం/పాలకుర్తి:**ప్రమాదవశాత్తు నీటి తొట్టిపై పడిన వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన ఘటన మండలంలోని వావిలాలలో జరిగింది. ఎస్ఐ డి పవన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన దొంగరి అశోక్ (42) పాలకుర్తిలో ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. సోమవారం రాత్రి మద్యం సేవించిన అశోక్ ఇంటిలో నుంచి బయటకు వచ్చి మద్యం మత్తులో కాలు జారి నీటి తొట్టి అంచుపై పడ్డాడు. దీంతో తలకు తీవ్ర గాయమైంది. ఆ సమయంలో అందరు నిద్రలో ఉండగా తీవ్ర రక్తస్రావం కావడంతో ఎవరు గుర్తించకపోవడంతో అశోక్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్లున్నారు. భార్య హరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ పవన్ తెలిపారు.

## వేసవిలో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:**వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటుచేయడం అభినందనీయమని జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అండర్‌పాస్ వద్ద జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు కూరెల్లి ఉపేందర్ గుప్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎస్ఐ దూదిమెట్ల నరేష్, కూరెల్లి వేదకుమార్ గుప్త, కొమ్మారెడ్డి రాజిరెడ్డి, సాయిరెడ్డి విజయ్ భాస్కర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు

**ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి :** ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివ రావు అన్నారు. వరంగల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీర్తినగర్ ఆరోగ్య మహిళా క్లినిక్‌ను మంగళవారం సందర్శించారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన వివరించారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హరిత యోగ శిబిరం ఆధ్వర్యంలో ములుగు రోడ్డులోని స్వయంకృషి వృద్ధాశ్రమంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రముఖ యోగ గురువు పోశాల శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా యోగా గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ యోగా లో శిక్షణను పొందుతున్న ఎర్రోజు విశాల అనిల్ కుమార్ పెళ్లిరోజును పురస్కరించుకొని ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. సమాజమే దేవాలయంగా భావించి గత 25 సంవత్సరాలుగా యోగా శిక్షణ తరగతులతో పాటు, యోగా సాధకుల పూర్తి సహాయ సహకారాలతో ఇలాంటి సామాజిక, సాంఘిక, సేవ కార్యక్రమాలను కొనసాగించడం జరుగుతుందని తెలియజేశారు. యోగ సాధన చేస్తున్న కుటుంబాలలో ఏ శుభకార్యమైన ఇలాంటి అనాథ ఆశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించటం చేస్తున్నానని యోగా గురువు శ్రీనివాస్ తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీ నాగిళ్ల. వేణు శర్మ, పరిమెళ్ళ. సునీల్, చుంచు. శ్రవణ్, స్వయంకృషి వృద్ధాశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## శ్రీగట్టుమల్లికార్జునుడికి బంగారం

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మడంలంలోని శ్రీగట్టుమల్లికార్జున స్వామికి గుండ్లసాగర్ గ్రామానికి చెందిన వంగ కుమారస్వామి తండ్రి కొమురయ్య తనుమొక్కుకున్న కోరిక నెరవేరిన సంధర్భంగా అర్ధతులం బంగారు కోరమీసం సమర్పిస్తానని మహాశివరాత్రి రోజున సమర్పించగా అదినకిలీ బంగారంగా శ్రీయుత సహాయ కమీషనర్ దేవాదాయ శాఖ వరంగల్ జిల్లా వారు నిర్ధారించగా వరంగల్ డివిజన్ దేవాదాయ పరిశీలకులు డి అనిల్‌కుమార్ పర్యవేక్షణలో తేటతెల్లమవడంతో బంగారు 31.3.2025 రోజున ఆలయ అర్చకులు మహేశ్‌శర్మ ,ఒగ్గుపూజారులు,సమక్షంలో ఒరిజినల్ అర్ధతులం బంగారాన్ని సమర్పించడం జరిగింది.

## ప్రజా ఆరోగ్య రక్షణ లక్ష్యం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల కడుపు నింపేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని బండనాగారం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం ప్రజల కోసం మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపడుతుందన్నారు.యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎద్దు హరీష్, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు రాజేష్ ఖన్నా, నాయకులు ప్రవీణ్, రాములు, సురేందర్, నరసమ్మ, రమేష్‌రెడ్డి, బాబు, సుధాకర్‌రెడ్డి, సురేష్, రేషన్ డీలర్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి ఒకరు మృతి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** పురుగుల మందుతాగి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని రామచంద్రాపూరం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ ఎస్‌కే హమీద్ తెలిపిన వివరాల ప్రకారం రామచంద్రాపురం గ్రామానికి చెందిన ఒగ్గు మహేష్ (42) గత 2 సంవత్సరాల క్రితం అప్పుచేసి తన కూతురు పెండ్లి చేశాడు. అతనికి ఉన్న ఒక్క ఎకరం భూమి నీరు లేక పంట చేతికి అందకపోవడంతో మద్యానికి బానిసై మనోవైధనకు గురై మార్చి 29న తన వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు సేవించగా వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించడం జరిగింది. చికిత్స పొందుతూ మార్చి 31సాయంత్రం మృతిచెందాడన్నారు. మృతుని సోదరుడు వెంకటేష్ ఫిర్యాదు మేరకు కసు నమోదుచేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య, ఒక కూతురు, కుమారుడున్నారు.

## పేదల జీవితాల్లో వెలుగులు

**ప్రజాపక్షం/పాలకుర్తి:**రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యంగా అన్ని సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నట్లు ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని శాతాపురం గ్రామంలో ఉచిత సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి లబ్దిదారులకు స్వయంగా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉచిత సన్నబియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. తహశిల్దార్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, పీఏసీఎస్ చైర్మన్ మైసిరెడ్డి, డీలర్లు ఏలూరి యాకయ్య, చత్రు నాయక్ ఉన్నారు.

## ఎల్‌ఒసి అందజేసిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండల కేం ద్రంలోని కట్టెల నాగమణి అనారోగ్యం బాగ లేక హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికి త్స పొందుతుండగా ఎల్‌ఒసి దరఖాస్తు చేసుకోగా మంజూరైన లక్షారూపాయల ఎల్‌ఒసి చెక్కును మ ంగళవారం ఎమ్మెల్యే సునీతాలక్ష్మా రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఉపసర్పంచ్ పద్మవెంకటేశ్, బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

## బంజారా పాస్టర్ల అభివృద్ధి కోసం కృషి చేస్తా



**ప్రజాపక్షం/శివ్వంపేట :** బంజారా ఫాస్టర్ల అబి వృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర బంజార ఫాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు తిమోతినాయక్ అన్నారు. నిజామాబాద్‌లో నూతన కార్యవర్గం ఎన్నిక కాగా శివ్వంపేట మండలం సీతారాం తండాకు చెందిన తిమోతినాయక్‌ను రాష్ట్ర అధ్య క్షులుగా ఎన్నుకున్నారు. తన సేవలను గుర్తించి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు ప్రతీ ఒక్క రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కొండాపూర్‌లో ఉచిత సన్న బియ్యం ప్రారంభం

ఆత్మకమిటీ చైర్మన్ ప్రభు



**ప్రజాపక్షం/ కొండాపూర్ :** మండల కేంద్ర మైన కొండాపూర్‌లో ఉచిత సన్నబియ్యం పంఫిణి కార్యక్రమాన్ని ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా సన్న బియ్యం ప ంపిణీ చేయడం చాలా సంతోషకరమైన విషయమన్నారు.అంతే కాకుండా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అ కార్యక్రమానికి కొండాపూర్ మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు ,కాంగ్రెస్ నాయకులు జయరాములు,నర్సింలుగ్రామస్తులుపాల్గొన్నా రు.

# ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి



**ప్రజాపక్షం/మనోహరాబాద్:**పరిశ్ర మలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో కార్మికుడు మృతి చెందిన సంఘటన మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి లోని కొండాపూర్ పారిశ్రామిక వాడలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మనోహరాబాద్ మండలంలోని కొండా పూర్ గ్రామంలో గల శ్రేయాన్ పాలిమర్ పరిశ్రమలో మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రఘునాథ్ 24 సం॥ కొంతకా లంగా పనిచేస్తున్నాడు.రోజు మాదిరి గానే మంగళవారం డ్యూటీలో చేరి విధులు నిర్వహిస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ షాక్ తగలడంతో అక్కడే కుప్ప కూలిపోయాడు. ఇది గమనించిన తోటి కార్మికులు పరిశ్రమ యాజమాన్యానికి సమాచారం ఇవ్వగా వారు వెంటనే ఆసు పత్రికి తరలించారు. అప్పటికే రఘునాథ్ మరణించినట్లు గుర్తించారు. దీంతో పరి శ్రమలో పనిచేస్తున్న కార్మికులు విధులకు హాజరు కాకుండా పరిశ్రమ వద్దకు చేరు కొని మృతి చెందిన కార్మికుడి కుటుంబా నికి న్యాయం చేయాలని నిరసన తెలి పారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేప ట్టారు. పరిశ్రమలో సరైన సేఫ్టీ లేకపో వడం వల్లే తరచుగా ప్రమాదాలు జరుగు తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి నిప్పంటించిన దుండగులను శిక్షించాలి



**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల కేంద్రంగా మంగళవారం రోజున దళిత ప్రజా సంఘాల ఆధ్వ ర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రంజాన్ పర్వదినాన జరిగిన దుర్ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన విషయం, తెలంగాణ రాష్ట్రం గద్వాల్ జిల్లాలోని కేటి దొడ్డి మండలం ఇర్కుచెడు గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు దళితులు బహుజనులు కలసి స్టాండ్ నిర్మాణం చేసి విగ్రహం ఏర్పాటు ప్రయ త్నంలో అదే గ్రామానికి చెందిన మరో వర్గం వారు అంబేద్కర్ విగ్రహం పెట్టొదని దాని వల్ల మాకు ఇబ్బంది అవుతుందని ఘర్షణకు దిగారు. ఘర్షణలో భాగంగా కొంతమంది దుండగులు డాక్టర్ బాబాసాహెబ్ అంబే ద్కర్ విగ్రహం పై పెట్రోల్ పోసి నిప్పంటించారు. అట్టి మంటలు ఆర్పే క్రమంలో విగ్రహంతో పాటు ఎస్ఐకి కూడా నిప్పు అంటుకుంది. భారతదేశానికి స్వతంత్రం వచ్చి 76 ఏళ్లు గడుస్తున్న భారత రాజ్యాంగాన్ని రాసి భారతదేశానికి దిక్సూచిగా నిలిచిన రాజ్యాంగ నిర్మాత మహనీయుడు అంబేద్కర్ విగ్రహాన్ని తగలబెట్టడం దుర దృష్టకరమని దళిత ప్రజా సంఘాలు మండిపడ్డాయి. ఇలాంటి సంఘటనలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టు దిట్టమైన చర్యలు తీసుకొని దోషులను కఠినంగా శిక్షించి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేసి ఉరిశిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఏప్రిల్ మాసం మొత్తం మహనీయుల మాసంగా దేశం రాష్ట్రం మహనీయుల జయంతులు చేస్తున్న క్రమంలో ఇలాంటి దుర్ఘటన జరగడం బాధాకర మని ఇలాంటి చర్యలు మళ్లీ పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన జీవోలు తెచ్చి రక్షణ కల్పిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాసి సంజీవ్, ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు, మాల మహానాడు మండల ఉపాధ్య క్షులు బండారి ఎల్లం, ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల అధ్యక్షులు జనగామ స్వామి, డొక్కా రామస్వామి, కాకి బాలరాజ్, బ్యాగరి రాజు, గుడ్ల బాబు, కొమ్మాట ఎల్లం, తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంగా మారిన రేగోడు రైతువేదిక




**ప్రజాపక్షం/రేగోడు:**రేగోడు రైతు వేదికలను ఆర్భా టంగా ప్రారంభించిన వసతులను సౌకర్యాలను వదిలే శారు రైతు వేదిక రెండు సంవత్సరాల క్రిందట ప్రారం భించారు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తో పాటు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేసిన కనెక్షన్ ఇవ్వకపోవడం గమ నాదం సమస్యల మధ్య రైతులు సమావేశాలు నిర్వహిం చుకుంటున్నారు రైతు వేదికలో ఫ్యాన్లు విద్యుత్ బల్బులు అలంకార మారాయి నీటి సౌకర్యాం లేకుండా పోయింది నీటి పోవడంతో మరుగుదొడ్లు నిర్మించిన నిర్బయంగా మారాయి ఆర్బాటంగా ప్రారంభించిన రైతు వేదికలో సమస్యలు తీర్చాలని రైతులు కోరుతు న్నారు .......

## ప్రతీ పేద కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ



**ప్రజాపక్షం/కొండపాక:** పేద ప్రజలు ప్రతిరోజు సన్న బియ్యం తినేలా చేయాలనే సంకల్పంతోనే సిఎం రేవంత్‌రెడ్డి ఉచితంగా సన్న బియ్యం అందించే పథకాన్ని ప్రారంభించాడని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు.సన్న బియ్యం అందించే కార్యక్రమాన్ని కొండపాక, దమ్మకపల్లి, మర్పడగ, సిరిసినగండ్ల, తదితర గ్రామాల్లో మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు రేషన్ దుకాణాల ద్వారా పేదలకు దొడ్డు బియ్యం అందేవని ఇకనుంచి ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం అందుతాయన్నారు.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సిఎం కృషి చేస్తున్నాడని పేర్కొన్నాడు.అనంతరం సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశా రు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దీలీప్ నాయక్, ఆర్ఐ బాలకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాసరి లింగారావు, మంచాల కనక రా ములు, సురేందర్, రవీందర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ బయలుదేరి వెళ్లిన విశ్వకర్మ సంఘం నాయకులు



**ప్రజాపక్షం/నర్సాపూర్:**ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బుధవారం జరిగే బీసీల 42 శాతం మహాధర్నకు మంగళవారం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కౌలే జగన్నాథం ఆధ్వర్యంలో నర్సా పూర్ కు చెందిన విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ నాయకులు ఢిల్లీ బయ లుదేరి వెళ్లారు. నర్సాపూర్ కు చెందిన విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ నాయకులు వడ్ల బిక్షపతి చారి, కమ్మరి వెంకటేశం చారి, వడ్ల నరేం దర్ చారి, వడ్ల ప్రవీణ్ చారి, అంజయ్య చారి, సదానందం చారి, సతీష్ చారి తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన అతికేం వెంకటస్వామి గౌడ్ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మెదక్ టిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంట తిరుపతిరెడ్డి మృతుడు కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. అట్టి డబ్బులను గ్రామ టిఆర్ఎస్ నాయకులు మండల మాజీ కోఆప్షన్ నెంబర్ మొహమ్మద్ గౌస్ జెల్లా దుబ్బరాజా గౌడ్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కేశాల యాదగిరి, మాజీ ఎంపీటీసీ కన్నా పావని అంజా గౌడ్, పర్శా గౌడ్, రాజు, ఫిరోజ్, శంకర్, మాజీ వార్డ్ మెంబర్ బాలరాజు, రాజా గౌడ్, రామా గౌడ్,ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కర్రే బాలయ్య, స్వామి, చంద్ర గౌడ్, కేశాల లక్ష్మణ్, పి.యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం ప్రారంభం

టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



**ప్రజాపక్షం/ సదాశివపేట :**సదాశివపేట మండలంలోని ఆరూరు గ్రామం ,ఇస్త్రీతాబాద్ గ్రామంలో సన్నబియ్యం పంఫిణిని టీజిఐఐసి చైర్ పర్సన్ ని ర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సిడిసి గడీల రామ్ రెడ్డి, పార్టీ మండల అద్యక్షు డు సిద్దన్న పాటిల్ మార్కెట్ చైర్మన్ కుమార్ అలాగే ఇస్త్రీతాబాద్ కాంగ్రెస్ అద్యక్షుడు కట్టెగౌస్, శ్రీనివాస్ సయ్యద్ హాజ్ బ్రలాం , శ్రీనివాస్ సయ్యద్ రసూల్ ,అబ్దుల్ రఫీ రాజ్ కుమార్, డప్పు రేణుక కె. సునీల్ ఓగ్గు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకం ప్రారంభం

తహసీల్దార్ ఫర్విన్ షేక్



**ప్రజాపక్షం/హత్నూర:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఉచిత సన్న బియ్య ం పథకాన్ని మండల కేంద్రమైన హత్నూరలో తహసీల్దార్ ఫర్విన్ షేక్ మంగళవారం పతకాన్ని ప్రార ంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాల ప్రారంభించినప్పటికి ప్రతిపేదవాడికి కడుపు నిండా భోజనం అందాలనే ఉద్దేశ్యంతో ఉచిత సన్న బియ్యం పథ కం ప్రారంభించడం జరిగిందన్నారు. ఉచిత సన్న బియ్యం పంపిణిలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకూడదని, పథకాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, పెంటయ్య, రేషన్ డీలర్లు, మల్లేశం ,న ర్సింలు , రవి అధికారులు తదితరులు పాల్గొన్నా రు.

## బిఆర్ఎస్ కార్యకర్తకు

రూ. 10వేల ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ కొండాపూర్ :** మరణించిన బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ప్రజా సేవకుడు యువ నాయకుడు పడమటి అనంత్ రెడ్డి అండగా నిలిచాడు. మండల పరిధిలోని మారేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ఓం ప్రకాష్ మృతి చెందాడు . వారి కుటుంబానికి ప్రజా సేవకుడు యువ నాయకుడు పడమటి అనంత్ రెడ్డి తన వంతు సహాయంగా రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేసారు. అంతే కాకుండా ఓం ప్రకాష్ కుటుంబానికి అండగా నిలిచారు.

# నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:**జిల్లాలో సన్న బియ్యం పంఫిణి ని నిరుపేదల ప్రజలకు వివిధ ప్రాంతాల్లో పంఫిణి చేసారు. సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింతాప్రభాకర్, నారాయఖేడ్‌లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి ,కంది, సదాశివపేటలో టీఎస్ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్బంగా నిరుపేద ప్రజలకు చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చిందని నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే ,సంజీవరెడ్డి, టీఎస్ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంఫిణి కార్యక్రమాన్ని మంగళవారం నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి నారాయణఖేడ్ పట్టణంలో మనూరు మండలం ఎనకపల్లి గ్రామంలో ,టీఎస్ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి కంది గ్రామంలో సదాశివపటే పట్టణాలలో సన్నబియ్యం పంఫిణి ని ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రేషన్ దుకాణాల ద్వారా నిరుపేదలందరికి సన్న బియ్యం పంఫిణి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించినట్లు తెలిపారు. ఇక మీదట అన్ని రేషన్ దుకాణాలలో ప్రతినెల సన్న బియ్యం పంఫిణి చేయనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ఒక్క నూతన రేషన్ కార్డు కూడా మంజూరు చేసిన పాపాన పోలేదన్నారు. దీంతో రాష్ట్ర ప్రజలు ఎన్నో ప్రభుత్వ పథకాల అమలు నోచుకోక పోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి రాగానే ప్రజాపాలన కార్యక్రమంలో నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరించిందని ఆరుగురు అందరికి రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డు ఉన్న వారందరికిప్రతి నెలఒక్కోక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంఫిణికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతీ పేద వాడికి ఇక సన్న బియ్యం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### రేషన్ బియ్యం పక్కదారి పడితే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/పటాన్ చెరు :**పటాన్ చెరులో సన్న బియ్యం లాంచనంగా ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి పేదవాడికి ఇక సన్న బియ్యమన్నారు. రేషన్ బియ్యం పక్కదారి పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిరుపేదల కోసం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం అందించడం అభినందనీయమని తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని నాయికోటి బస్తీ రేషన్ దుకాణంలో లబ్దిదారులకు సన్నబియ్యం పంఫిణి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జీఎంఆర్ లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్దిదారుల కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ బియ్యాన్ని బహిరంగ మార్కెట్లో విక్రయించకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకోసం లబ్దిదారులు ,రేషన్ డీలర్లు ప్రభుత్వానికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ రంగారావు, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రీయ విద్యాలయంలో దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** కంది మండలం ఆర్డినెన్స్ ప్యాక్టరీలోని కేంద్రీయ విద్యాలయంలో 2వ తరగతి నుంచి ప్రవేశం కోసం ఈ నెల 11 వరకు పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు. దరఖాస్తు ఫారాలను కార్యాలయంలో పొందు పరిచి అక్కడే సమర్పించాలని తెలిపారు. ఆయా తరగతుల్లో ఖాళీలను బట్టి ప్రధాన్యత క్రమంలో సీట్లను భర్తీ చేస్తామని వివరించారు.

## జిల్లాలో నెల రోజుల పాటు 30, 30 (ఎ) పోలీసు యాక్ట్ అమలు

ఎస్పి పరితోష్ పంకజ్




**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:**జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (ఏప్రిల్ 1వ తేది నుండి 30 వరకు ) జిల్లా వ్యాప్తంగా 30 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. పోలీసుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు,నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్ ,సభలు సమావేశాలు నిర్వహించరాదని శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా ప్రజాధనానికి నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యకాలపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు ,ప్రజాప్రతినిధులు వివిద సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబందిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## జిల్లా కేంద్రంలో నీటి కష్టాలు

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:**జిల్లా కేంద్రమైన సంగారెడ్డి లో గత మూడు రోజుల నుండి నీటి కష్టాలు అమలుకున్నాయి. మండల కేంద్రమైన కంది శివారులో మిషన్ భగరీథ ఫైప్ లైన్ నాలుగు రోజుల క్రితం పగిలింది. సంగారెడ్డి పట్టణానికి నీటి సరఫరా ఏసే వాల్వ్ అక్కడే ఉండటంతో మూడు రోజులుగా సరఫరా నిలిచిపోయింది.దీంతో సంగారెడ్డి పట్ణణ పరిధిలో మిషన్ భగీరథ సరఫరా చేయాల్సిన 20 కాలనీల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉగాది, రంజాన్ పర్వదినాల్లోనూ అదికారులు నీటి పరఫరా పై దృష్టి సారించలేదని ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. పురపాలకకు చెందిన మూడు ట్యాంకర్ల ద్వారా తాగు నీటిని సరఫరా చేస్తున్నారు. ఎండలు ఎక్కువగా ఉండటంతో అదిత్య నగర్, ఓడిఎప్ 2020 కాలనీ బాలాజీ నగర్, హరిత నగర్, బ్యాంకు కాలనీ తదితర చోట్ల ప్రజలు మిషన్ భగీరథ నీటిపైనే ఆధారపడ్డారు. ఇక్కడ భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లు నీరందించలేని స్థితికి చేరాయి మరమ్మతులు చేయించి సరఫరాను పునరుద్దరిస్తామని డీఈఈ ఇంటియాజ్ అహ్మద్ పేర్కొన్నారు.

## శ్రీవేంకటేశ్వర జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/ హత్నూర :**హత్నూర మండలం సికంద్దాపూర్, వడ్డేపల్లి గ్రామంలో ప్రతి ఏటా నిర్వహించే శ్రీ వేంకటేశ్వర జాతర ఉత్సావాలు సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ ఉత్సవాలలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడి పాడి పంటలు పండి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతున్ని వేడుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మాయిని శ్రీకాంత్ ,మాణిక్య రెడ్డి, వీరేందర్, నరసింహ రెడ్డి, రామచంద్రారెడ్డి, నర్సింలు ,గోవర్దన్ రెడ్డి, గొల్ల కృష్ణ ,యాదగిరి, మన్నె రమేష్, ఇంతకి ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మూడు మండలాల్లో 65 వరికొనుగోలు కేంద్రాలు మంజూరు

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్, మాక్లూ ర్, డొంకేశ్వర్ మండలాల్లో ఈ యాసంగి సీజన్‌కు 65 వరి కొనుగోలు కేంద్రాలు మంజూరు చేసింది. నందిపేట్ మండలంలో 17 మహిళాసంఘాలకు, 8 ప్రాథమిక సహకార సంఘాలు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తాయి. మాక్లూ ర్ మండలంలో 18 మహిళా సంఘాలకు, 2 మెప్మా, 9 సింగిల్ విండోలు డొంకేశ్వర్ మండలంలో 5 మహిళా సంఘాలకు, 6 సహకార సంఘాల ఆద్వర్యంలో వరి కొను గోలు కేంద్రా లు రెండు రోజుల్లో ప్రారంభం కానున్నాయి. రై తులు దాన్యం అమ్మకానికి ఎదురుచూస్తున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం / బాన్సువాడ :** బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటి ఛైర్మన్ మంత్రి అంజవ్వ గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాల న్నారు. కార్యక్రమంలో నాయకుతలు నా రాయణ రెడ్డి, వెంకటరెడ్డి, డైరెక్టర్లు బండి సాయిలు యాదవ్, బండి సాయిలు, సం తోష్, సొసైటీ కార్యదర్శి మనోహర్, రైతు లు తదితరులు పాల్గొన్నారు.

## కామోల్ లో వైభవంగా సామూహిక కుంకుమార్చన..



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా మండలంలో కామోల్ గ్రామంలో సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీరామనవమి నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా కుంకుమార్చన నిర్వహించారు.హరిమౌనస్వామి రోటి గూడ,ఆలయ అర్చకుడి నరసింహారావు జోషి ఆధ్వర్యంలో కార్యక్రమం వైభవంగా కొనసాగింది.మహిళలు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.అనంతరం తీర్థప్రసాదాలు వితరణ చేశారు.రోజు ఉదయం 4 గంటలకు కాకడ హారతి భజన కీర్తన కార్యక్రమం కొనసాగుతున్నాయి.

# అంగన్వాడి బడి భవనం టీచర్లు లేక విద్యార్థుల అవస్థలు...




**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలం లోని సొద్గాం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం భవనం లేక టీచర్ లేక అంగన్వాడీ విద్యార్థుల గందర గోళం ఉన్నదని గ్రామస్తులు వాపోతు న్నారు.ఈ సందర్భంగా పలువురు పెద్దలు మాట్లా డుతూ అంగన్వాడీ కేంద్రం భవనం శిథిలావస్థ కు చేరడంతో ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్లో విద్యార్థు లకు ఉంచడం జరుగుతుందని ఒక నూతనన భవనం ప్రభుత్వం మంజూరు చేస్తే ప్రభుత్వ పాఠశా లలోనే బాగుంటుందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.అలాగే అంగన్వాడీ టీచర్ లేక విద్యార్థులకు ఏమి విద్యా బోధన చెప్పలేని పరిస్థితి ఉందని టీచర్ ని నియ మిస్తే బాగుంటుందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.అలాగే మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో టీచర్ లేదు,అలాగే కనకాపూర్ లో ఆయా లేదు గడ్ చందాలో ఆయా లేదు.లక్ష్మీ నగర్ తాండ ఆయా లేదు,ఇన్ని గ్రామాలలో టీచర్ల కొరత ఆయాల కొరత ఉంది అధికారులు నాయకులు స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## నిజామాబాద్‌లో ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** ఆటిజం ఉన్న పిల్లలకు సమాజం, ఉపాధ్యాయులు, వైద్య నిపుణులు కలిసికట్టుగా మద్దతుగా నిలవాల్సిన అవసర ముందని ఇండియన్ సైక్రియా టిక్ సొసైటీ డాక్టర్ విశాల్ అన్నారు. మంగళవారం ఖలీల్ వాడిలో డాక్టర్ విశాల్ చైల్డ్ గైడెన్స్ క్లినిక్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆటిజం ఏప్రిల్ 2ను పురస్కరించుకొని అవగా హన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ జీవన్‌రావు ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ విశాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు సమయానికి వైద్య సలహా తీసుకోవడం, ఆటిజం స్పెక్ట్రమ్ డిసార్డర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రారంభదశలో గుర్తించడం, సరైన చికిత్స అందించడం వంటి అంశాలపై ఆటిజం బాధిత పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

**ఆటిజం లక్షణాలు**

భావ వ్యక్తీకరణలో లోపం, సామాజిక పరిచయం సమ స్యలు, పరిసరాలలో మార్పుల పట్ల అత్యధిక సున్నితత్వం కలిగి ఉంటారన్నారు. పిల్లల మానసిక ఆరోగ్యంపై అవగా హన పెంచడానికి డాక్టర్ విశాల్ చైల్డ్ గైడెన్స్ క్లినిక్ ఎల్ల ప్పుడు కట్టుబడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పోలీసు ఆఫీసర్ జీవన్‌రావు, ఆధ్యాత్మిక కార్యకర్త చిరంజీవాచార్యులు సహా అనేకమంది వైద్యులు, తల్లిదం డ్రులు, పాల్గొన్నారు.

## పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ



**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండ లంలో ప్రారంభమైన సన్న బియ్యం పంపిణీ రాష్ట్రంలోని పేదలందరికీ సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని, ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని పలు వురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో గల రేషన్ షాపుల్లో తెల్ల రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారం భించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, బట్టి విక్రమార్క, సుదర్శన్ రెడ్డి ల చిత్ర పటా లకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో రేషన్‌కార్డుదా రులకు ఉచితంగా సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం ప్రారం భించడం జరిగిందని, ఆహార భద్రతా కార్డులు కలిగిన వారికి ఇప్పటి వరకు ఇస్తున్న దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయనున్నామన్నారు. వేల కోట్ల రూపాయల సబ్సిడీ భరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న బియ్యంలో 85శాతానికి పైగా దుర్వి నియోగం అవుతున్నట్లు ప్రభుత్వం గుర్తించిందని, దొడ్డు బియ్యాన్ని తినేందుకు ఇష్టపడని పేద, మధ్య తరగతి వర్గాలు పెద్ద సంఖ్యలో రేషన్ దుకాణాల నుంచి తీసుకున్న బియ్యాన్ని ఆ సమీపంలోనే దళారులకు కిలో రూ. 10నుంచి 13రూపాయాలకు విక్రయించడం, లేదంటే డీలర్ల నుంచి అసలు బియ్యం తీసుకోకుండా అతను ఇచ్చిన మొత్తం తీసుకొని వెళ్లడం జరిగేదని ఇప్పుడా పరి స్థితి ఉండదన్నారు.

రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ పేద లకు ఓ వరం వంటిదన్నారు. ఈ కార్యక్రమంలో తహసీ ల్దార్ ధన్వాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, నాయకులు బిల్ల రామ్మోహన్, ఎల్లయ్య యాదవ్, ఈరంటి లింగం, రాజశేఖర్, రాధాకిషన్ గౌడ్, కిషోర్, రవి కుమార్, కామప్ప, ఆకారం సాయిలు, జహీ రోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# షకీల్ బియ్యం ఎగవేత కేసులో కొత్త మలుపు

### రూ.120 కోట్ల విలువైన బియ్యం గాయాబ్

### హైకోర్టు ఆశ్రయించిన మిల్లర్ కిషోర్




**ప్రజాపక్షం/బోధన్:** టిఆర్ఎస్ పార్టీ బోధన్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ బియ్యం ఎగవేత కేసులో కొత్త మలుపు నెల కొంది. ప్రభుత్వం ఇచ్చిన వడ్ల ఎగవేతకు మాజీ ఎమ్మెల్యే చేసిన ప్రయత్నం విఫలమైంది. ప్రభుత్వానికి అప్పగించాల్సిన కస్టం మిల్లింగ్ రైస్ ను మాయం చేసి షకీల్ తన మిల్లులోని బియ్యం బకాయి లేమీ లేవని కప్పి పుచ్చడానికి చేసిన అక్రమ బియ్యం బదిలీ వ్యవహారం బెడిసి కొట్టింది. షకీల్ తన రైస్ మిల్లు నుంచి తన మిల్లులకు ధాన్యం తరలించినట్లు అధికారులు తప్పుడు పత్రాలు సృష్టించారని, తన సంతకాలు ఫోర్జరీ చేశారని నిజామా బాద్ జిల్లా వర్ని మండలానికి చెందిన రైస్ మిల్లర్ బోయపాటి కిషోర్ హై కోర్టును ఆశ్రయించారు. కిషోర్ హై కోర్టులో జరిపిన న్యాయ పోరాటం ఫలితంగా బండారం బయటపడింది. ప్రభుత్వం ఇచ్చిన వడ్లను బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ గయాప్ చేసేందుకు సహకరించిన నిజామాబాద్ జిల్లా గతంలో పని చేసిన అధికారులకు అదనపు కలెక్టర్‌గా పని చేసిన చంద్రశే ఖర్, డిసిఓగా పని చేసిన చంద్ర ప్రకాష్, డిప్యూటీ తహసీల్దార్ నిఖిల్ రాజు లపై హై కోర్టు ఆదేశాల మేరకు వర్ని పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ ఎమ్మెల్యే షకీల్ కు క్లీన్ చీట్ ఇచ్చేందుకు అక్రమ బదిలీ దొంగ పత్రాలు సృష్టించిన అధికారులపై కేసులు నమోదు అయ్యాయి.

## జాన్కంపేట్ సొసెటీలో రెతుల సమావేశానికీ ఆహ్వానం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ సోసైటీ ఆవరణలో రైతుల సమావేశం ఏర్పాటు చేయ నున్నట్లు సోసైటీ ఛైర్మన్ మిద్దె నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు బుధవారం ఉదయం 10గంటలకు 2025 రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు విషయమై స్థానిక రైతు లతో ఈ సమావేశంలో చర్చిస్తామన్నారు. సమావేశానికి రైతులం దరూ హాజరు కావాలని ఆయన కోరారు.

## అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందుతాయి



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ మహ్మద్‌నగర్ మండల అధ్యక్షుడు రవీంధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మహ్మద్‌నగర్ మండలంలోని దూప్‌సింగ్‌తాండాలతో ఆయన రేషన్ షాపు ద్వారా అర్హులైన లబ్దిదారులకు సన్నవతాండాలో ఆయన అర్హులైన రేషన్‌కార్డు లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరాస ప్రభుత్వం పదేండ్ల పాలనలో రేషన్ కార్డులపై సన్నబియ్యం ఇస్తామని ప్రకటనలకే పరిమితమయ్యారే తప్పా ఇవ్వలేదని, కేవలం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులకు సన్నబియ్యం అందజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీంధర్‌రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సవాయిసింగ్, నాయకులు బలరాం, సక్రు, రాజు, ఓంకార్, శ్రీను, గంగారాం, జైపాల్, సంతోష్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.